## ఖమ్మం అంకుర హాస్పిటల్స్‌లో అత్యాధునిక ఐవిఎఫ్ సేవలు ప్రారంభం

- డాక్టర్ సిహెచ్ రాకేష్, ఎండి పీడియాట్రిక్
- ఐవిఎఫ్, సిడిసి బ్రాంచ్ ను లాంచనంగా ప్రారంభించిన వైద్య నిపుణులు
- ఖమ్మం గుమ్మంలో మరో అత్యాధునిక సేవలకు సిద్ధమైన అంకుర హాస్పిటల్స్

3




## ఎస్ఎస్‌సి ఫలితాల్లో త్రివేణి ప్రభంజనం




4

# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 01 మే 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ






## పదిలో మెరిసిన కవలలు

- ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయిన పేదింటి బిడ్డలు
- అభినందనలు తెలిపిన పలువురి ప్రముఖులు



**కొత్తగూడెం, ఏప్రిల్ 30(కెరటం న్యూస్ ప్రతినిధి)**

వారిద్దరూ కవల పిల్లలు. తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుంటేనే ఆ కుటుంబానికి పూట గడిచేది. తమ పిల్లలను ఉన్నత స్థితిలో చూడాలన్న ఆశయంతో ప్రైవేటు పాఠశాలల్లో చదివించే స్తోమత లేక ఇద్దరు పిల్లలను వేరు వేరు ప్రభుత్వ హాస్టల్లో ఉంచి చదివిస్తున్నారు. తల్లిదండ్రులు పడ్డ కష్టానికి ప్రతిఫలంగా బుధవారం వెల్లడించిన పది ఫలితాల్లో ఫస్ట్ క్లాసులో పాసై అందరి చేత ప్రశంసలు అందుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామపంచాయతీ గుడి తండాకు చెందిన భూక్యా మంగ్యా కాలానుగుణంగా ఊరూరా తిరుగుతూ ఐస్క్రీమ్లు కాయగూరలు ఫ్రూట్స్ అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి ముగ్గురు ఆడపిల్లలు సంతానంలో ఇద్దరు కవలలు. ఇద్దరు కవలలు ఒకరు రామవరం హాస్టల్లో చదువుతుండగా మరొకరి ఇల్లందు వద్ద గల సుదిమల్లలో చదువుతున్నారు. బుధవారం వెల్లడించిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రామవరం హాస్టల్లో చదువుతున్న హేమలత 487 మార్కులు సాధించగా ఇల్లందు సుధీమల్ల హాస్టల్లో చదువుతున్న హైమావతికి 561 మార్కులు సాధించింది. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబంలో ప్రభుత్వ హాస్టల్లో చదువుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఫస్ట్ క్లాసులో పాస్ అయిన ఇద్దరికీ కవలలను గ్రామస్తులు పలువురు ప్రముఖులు అభినందించారు.

## బాబాయ్ హోటల్‌లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ



**కొత్తగూడెం, ఏప్రిల్ 30(కెరటం న్యూస్ ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలోని బాబాయ్ హోటల్‌లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా అనే విషయాలను పరిశీలించారు. హోటల్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేసినట్టు సమాచారం. హోటల్ లో వాడుతున్న ముడి సరుకులను తనిఖీ చేసి హోటల్‌లో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రూ.లక్షల్లో వ్యాపారం లైసెన్స్ మాత్రం లేదు ?**

ఎన్నాళ్ళ నుంచో రైతు బజార్ ప్రాంతంలో ఎప్పటినుండో ఉన్న బాబాయ్ హోటల్ రోజుకు సుమారుగా 20 వేలు చొప్పున నెలకు లక్షల్లో వ్యాపారం చేస్తున్నప్పటికీ ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకపోవడంతో పాటుగా బహిరంగంగా రోడ్డుపైనే వంటలు చేయడం గురించి మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ సహా రాష్ట్ర అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీలు చేపట్టినట్టు సమాచారం.

# జనాభా లెక్కలతో పాటు కులగణనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..

- స్వాగతించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయం: ఎంపీ రవిచంద్రలి
- ఫలించిన బీఆర్ఎస్ పోరాటం: ఎంపీ రవిచంద్ర
- ఇది బీసీల విజయం: ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దేశంలో జనాభా లెక్కల సేకరణ సందర్భం లో కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్న: ఎంపీ రవిచంద్ర దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరించేటప్పుడు,దాంతో పాటుగా కులాల గణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వకం గా స్వాగతించారు.ఇది బీఆర్ఎస్ విజయమని, బీసీల ఐకమత్యానికి ఒక ప్రబల నిదర్శనమని వ్యాఖ్యానించారు.అనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయాలకు, అణిచివేతకు గురవుతున్న బీసీల పక్షాన బీఆర్ఎస్ నిలబడి పోరాటాలు చేసిన ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తమిళనాడులో బీసీల సంక్షేమం, అభ్యున్నతికి అమలవుతున్న కార్యక్రమాలు,పథకాలను బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఆ రాష్ట్రంలో పర్యటించి అధ్యయనం చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో చోటు చేసుకున్న తప్పిదాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ఉద్యమించిందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించి తీరాల్సిందేనన్న బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తమ పార్టీ బీఆర్ఎస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి కూడా అణగారిన వర్గాలకు కొండంత అండగా ఉంటున్న సందర్భాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు అనుకూలంగా,చట్టసభలలో మహిళలు,బీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడమే కాక కేసీఆర్ స్వయంగా ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం అందించడాన్ని.. బీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు పలుమార్లు లేఖలు రాయడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అలాగే, ఢిల్లీ వేదికగా పలుమార్లు ధర్నాలు చేపట్టి,సభలు, సమావేశాలు నిర్వహించి ఓబీసీల ఐక్యతను దేశానికి చాటి చెప్పామని ఎంపీ వద్దిరాజు వివరించారు. కులగణన చేపట్టే సందర్భంగా ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా,తప్పిదాలు జరుగకుండా పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో 33%, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీని కోరారు.అలాగే, తెలంగాణలో మంత్రివర్గ విస్తరణను వెంటనే చేపట్టి ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే కేటాయిస్తూ ప్రాధాన్యత శాఖలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.: ఎంపీ రవిచంద్ర

**ఫలించిన బీఆర్ఎస్ పోరాటం: ఎంపీ రవిచంద్ర**

**ఇది బీసీల విజయం: ఎంపీ రవిచంద్ర**

దేశంలో జనాభా లెక్కల సేకరణ సందర్భంలో కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్న: ఎంపీ రవిచంద్ర దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరించేటప్పుడు,దాంతో పాటుగా కులాల గణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వకంగా స్వాగతించారు.ఇది బీఆర్ఎస్ విజయమని,బీసీల ఐకమత్యానికి ఒక ప్రబల నిదర్శనమని వ్యాఖ్యానించారు.అనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయాలకు, అణిచివేతకు గురవుతున్న బీసీల పక్షాన బీఆర్ఎస్ నిలబడి పోరాటాలు చేసిన ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తమిళనాడులో బీసీల సంక్షేమం, అభ్యున్నతికి అమలవుతున్న కార్యక్రమాలు,పథకాలను బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఆ రాష్ట్రంలో పర్యటించి అధ్యయనం చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో చోటు చేసుకున్న తప్పిదాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ఉద్యమించిందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించి తీరాల్సిందేనన్న బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తమ పార్టీ బీఆర్ఎస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి కూడా అణగారిన వర్గాలకు కొండంత అండగా ఉంటున్న సందర్భాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు అనుకూలంగా,చట్టసభలలో మహిళలు,బీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడమే కాక కేసీఆర్ స్వయంగా ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం అందించడాన్ని.. బీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు పలుమార్లు లేఖలు రాయడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అలాగే, ఢిల్లీ వేదికగా పలుమార్లు ధర్నాలు చేపట్టి,సభలు, సమావేశాలు నిర్వహించి ఓబీసీల ఐక్యతను దేశానికి చాటి చెప్పామని ఎంపీ వద్దిరాజు వివరించారు. కులగణన చేపట్టే సందర్భంగా ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా,తప్పిదాలు జరుగకుండా పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో 33%, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీని కోరారు.అలాగే, తెలంగాణలో మంత్రివర్గ విస్తరణను వెంటనే చేపట్టి ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే కేటాయిస్తూ ప్రాధాన్యత శాఖలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.

# వెటర్నరీ జేడీ దంపతులకు ఘన సన్మానం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

పశు సంవర్థక శాఖలో జాయింట్ డైరెక్టర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన డా. వెంకటనారాయణకు ఘన సన్మానం జరిగింది. బుధవారం పదవి విరమణ పొందిన ఖమ్మం శాఖ జేడీ డాక్టర్ కే వెంకట్ నారాయణకు ఖమ్మం జిల్లా పశు వైద్య మరియు శాఖ సిబ్బంది మరియు ఉద్యోగ మిత్రులు ఆత్మీయులు ఘనంగా సన్మానించారు. ఖమ్మం లోని ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన అనేక మంది ఉద్యోగుల సమక్షంలో వెంకటనారాయణ కు చెందిన బంధువులు, స్నేహితులు, భారీ ఎత్తున తరలివచ్చి ఈ యొక్క వేడుకలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఏ. సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ జేఎస్ఎమ్, పశు సంవర్ధక శాఖ ఏడి కే అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఇండస్ట్రీస్ డిప్యూటీ డైరెక్టర్ ఏ సత్యనారాయణ మాట్లాడుతూ... నిరాడంబరంగా నిజాయితీగా అత్యంత



విలువలతో కూడిన బాధ్యతలు నిర్వర్తించి డాక్టర్ వెంకటనారాయణ ఉద్యోగానికి వన్నెతెచ్చారని కొనియాడారు. ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ అనేది సర్వసాధారణమని జీవితంలో మిగతా భాగం తన కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి జీవితంలోని మధుర క్షణాలను అనుభవించాలని సత్యనారాయణ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున డాక్టర్ వెంకటనారాయణకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

## 10వ తరగతి ఫలితాల్లో నారాయణ స్కూల్స్, ఖమ్మం అద్భుతమైన విజయాన్ని సాధించాయి





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

10వ తరగతి ఫలితాల ప్రకటనతో నారాయణ స్కూల్స్ విద్యాపరంగా మరో మైలురాయిని ప్రకటించడం గర్వంగా ఉంది . ఓ ఎస్ సి ఎస్ కవిరాజ్ నగర్ విద్యార్థి సాహు సాయి శ్రీ వర్ధన్ %ు చీశీ%.2531104412 473/500 , ఇ ఎన్ సి ఎస్ జమ్మిబండ విద్యార్థి శంకర్ నందన్ సర్వదేవభట్ల %ు.బీశీ%.2531100548 570/600 , షేక్ రుక్ర %ు.చీశీ%.2531100714 569/600 సాధించారు . రెండు బ్రాంచ్‌లు 100% ఉత్తీర్ణత శాతాన్ని సాధించాయి మరియు 95% పైగా విద్యార్థులు 500 కు పై మార్కులు సాధించారు . విద్యార్థులు , ఉపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వహణ యొక్క కృషి , అంకితభావం మరియు నిబద్ధతను ప్రదర్శించాయి . ఈ విజయాన్ని సాధ్యం చేసిన వారి అవిశ్రాంత కృషి మరియు జట్టుకృషికి నారాయణ స్కూల్స్ ఏజీఎం రాంకీ అభినందించారు . యాజమాన్యం అందరు విద్యార్థులు , ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను అభినందించింది . ఇంత అద్భుతమైన ఫలితాలతో, నారాయణ ఖమ్మం జిల్లాలో విద్యాపరంగా అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు . ఈ అద్భుతమైన ఫలితాలను ఆర్ ఐ క్రాంతి , కోఆర్డినేటర్ ప్రవీణ్ , ప్రిన్సిపాల్ అమల రేఖ , ఏ డి లు మాధవరావు , షరీఫ్ అభినందించారు . ఈ అత్యుత్తమ పనితీరు నారాయణ ఫలితాల ఆధారిత బోధనా పద్ధతి , స్థిరమైన విద్యా మద్దతు మరియు విద్యార్థి - కేంద్రీకృత వ్యూహాలకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు . మా విద్యార్థులు ఉత్తీర్ణులవ్వడమే కాకుండా అద్భుతమైన గ్రేడ్‌లను కూడా సాధించారు , సంస్థకు కీర్తిని తెచ్చిపెట్టారు.

### పది ఫలితాల్లో మెరిసిన టి. దుర్గా భవాని



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం మహాత్మగాంధీ జ్యోతిభా పూలె గురుకుల పాఠశాలలో దాన వాయిగూడెం 10 క్లాసులో టాపర్ గా నిలిచిన తూము దుర్గా భవాని 600 మార్కులకు గాను 593 స్కూల్ టాపరగా నిలిచింది. ఖమ్మం జిల్లా. చింతకాని మండలం. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన. తూము కృష్ణారావు భార్య రమాదేవి సామాన్య నిరుపేద రైతు కుటుంబం నుంచి వచ్చిన దుర్గాభవాని చదువు నిమిత్తం దానవాయిగూడెం ఖమ్మం రూరల్ మండల్ మహాత్మా గాంధీ జ్యోతి పూలే గురుకుల పాఠశాలలో టెన్త్ క్లాస్ పాఠశాలలో చదవి 600 మార్కులు గాను 593 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది మునుముందు. ఇలాగే ఎన్నో విజయాలు సాధించాలని ఈ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎస్ఎస్‌సి ఫలితాల్లో త్రివేణి ప్రభంజనం

- **600 మార్కులకుగాను 593 మార్కులు సాధించిన త్రివేణి విద్యార్థి**
- **వంద శాతం ఫలితాలు సాధించిన దిగ్గజ విద్యాసంస్థ**
- **స్వీట్లు పంచి విద్యార్థులకు అభినందించిన డైరెక్టర్లు**

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

బుధవారం తెలంగాణ పదో తరగతి- 25 ఫలితాలలో త్రివేణి విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ప్రగతిఫలాల తెలంగాణలో ప్రభంజన ఫలితాల త్రివేణి సంచలన రికార్డును సాధించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవతరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరక్టర్ డా? గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు పత్రికకు ఓ ప్రకటనను విడుదల చేశారు. త్రివేణి అన్ని బ్రాంచీలలో గల తమ విద్యార్థులు ఎస్ఎస్ సి లో 600మార్కులకుగాను 593 మార్కులు సాధించి టాప్ ప్లేస్లో నిలిచారని తెలిపారు. అలాగే వరుసగా 593, 590,587,587,587, 586, 586, 586,586, 584, 583,583, 583, 582, 582, 581, 581, 581, 581, 580, 580, 580,.. వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది త్రివేణి. 570మార్కులకు పైగా 61మంది విద్యార్థులు, 550మార్కులకు పైగా 200మంది, 500లకు పైగా మార్కులను 686మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. గతంలో గ్రేడుల విధానంలోనైనా, నేడు మార్కులు గ్రేడుల విధానంలోనైనా త్రివేణికి తిరుగులేదని తెలిపారు. అలాగే అత్యధిక







బ్రాంచీలలో 100శాతం పాస్పర్సంటేజ్తో మరోసారి తెలంగాణ నెం.1గా త్రివేణి నిలిచిందని తెలిపారు. ఇన్ని విజయాలకు కారణం మారే తరానికి, మారే విద్యావిధానాలకు అనుగుణంగానూ, నేటి పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యాప్రణాళికలను రూపొందించి తదనుగుణంగా విద్యనందిస్తున్నా మని తెలిపారు. అలాగే .తమ విద్యాసంస్థల్లో అనుభవం, అంకితభావం గల బోధనా సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన ' విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. పదిలో లో టాప్లేడ్ల సాధనకే పరిమితంకాక, ఐఐటీ, ఎన్ ఈఈటీ జేఈఈ ఓ, ఎన్ టి ఎస్ ఈ, ఒలింపియాడ్ విజయం సాధించేలా పటిష్ఠమైన పునాదిని ఏర్పరుస్తుందని, వారి ఉజ్వల భవితకు నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. ఈ విజయాలు హైదరాబాద్, ఖమ్మం మరియు కొత్తగూడెంలో గల తమ బ్రాంచీల నుండి సాధించామని ఈ సందర్భంగా ఎస్ ఎస్ సీ లో విజయం సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, బోధన, బోధనేతర సిబ్బందికి తమ శు భాభినందనలను తెలిపారు.

# పది ఫలితాల్లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ ప్రభంజనం

**చింతకాని, కెరటం న్యూస్**

బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పది ఫలితాలను గౌరవనీయులైన ముఖ్యమంత్రివ ర్యులు రేవంత్ రెడ్డి పది ఫలితాలను విడుదల చేయడం జరిగింది. ఆ ఫలితాలలో చింతకాని మండలానికి చెందిన శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉన్నతమైన మార్కులను సాధించడమే కాకుండా చింతకాని, బోనకల్ మండలాల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. (ఎండి. సోహెల్ 569/600).అంతేకాకుండా 100శాతం ఉత్తీర్ణత ఫలితాలను సాధించి బోనకల్లు చింతకాని మండలాల్లో సాటిలేని స్కూల్ గా నిరూపించుకోవడమే కాకుండా శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఉన్నత శిఖరాలను చేరుకునే విధంగా చేసినారు. ఇంతటి ఘనమైన విజయాలను సాధించి రెండు మండలాల్లో మొదటి స్థానంలో గ్లోబల్ హైస్కూల్ ఉంచినందుకు గాను శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఫౌండర్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది. చింతకాని, బోనకల్లు మండలాల్లో



తిరుగులేని శ్రీ గ్లోబల్ హై స్కూల్ 100శాతం ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు శ్రీ గ్లోబల్ కు వన్నె తెచ్చారు. పరీక్షకు హాజరైన వారు 31 మంది కాగా, ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత 31మంది సాధించారు. అందులో టాప్ మార్కులు సాధించిన వారిలో.. ఎండీ సోహెల్ : 569/600, సాహితి, 557/600, వైష్ణవి, 555/600, నరేష్, 545/600, గ్రహీత 535/600, చందన, 531/600, దీపిక, 529/600, సజిత 521/600, రాహుల్. 525/600, ఉదయ్ 522/600, పృధ్విరాజ్ 518/600 సాధించారు. 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 11 మంది, 500 - 450 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు12 మంది, 450 - 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 08 మంది ఉన్నారని దివాకర్ రెడ్డి తెలిపారు. విజయసాధకులైన మా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు. ఇట్టి ఘనమైన విజయాన్ని సాధించిన మా విద్యార్థిని విద్యార్థులను శ్రీ గ్లోబల్ హైస్కూల్ ఫౌండర్ అయినటువంటి శ్రీ ఇనుకుల దివాకర్ రెడ్డి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయటం జరిగింది. అదేవిధంగా పాఠశాల మేనేజ్మెంట్ అయినటువంటి వాహిని మేడం, సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ అయినటువంటి తన్నీరు రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు అయినటువంటి తిరుపతి రావు , కోటేశ్వరరావు, మురళి, సలీం, వెంకట్రావు, పవన్ కుమార్, కృష్ణ, లక్ష్మణరావు, గోపి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విజయం సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది. ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి కారకులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు కూడా శ్రీ గ్లోబల్ హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయడం జరిగింది.

# మీలో ఒకడిని.. మీ వాడిని

- చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భువనగిరిలో బుధవారం చిన్నారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు.భువనగిరిలోని విద్యానగర్ లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్ర రోడ్ పక్కన చిన్నారులు క్రికెట్ ఆడుతుండడాన్ని చూసి కొద్దిసేపు వారితో కలిసి ఆడి మరింత ఉత్సాహపర్చారు. సరైన ఆట వస్తువులు లేకుండా ఆడుతుండటాన్ని గమనించి తన వెంట వారిని స్పోర్ట్స్ షాప్ వద్దకు తీసుకెళ్లి బ్యాట్స్,బాల్స్, కిట్ కొని బహుకరించారు.చదువుతో పాటు ఆటల్లో కూడా బాగా రాణించాలని,జీవితంలో ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు,పుట్టినగడ్డకు మంచి పేరు తీసుకు రావాలని ఎంపీ రవిచంద్ర చిన్నారులకు ఉద్బోధ చేశారు, సంపూర్ణ ఆశీస్సులు అందజేశారు.ఎంపీ





వద్దిరాజు కారును స్వయంగా నడుపుతూ చిన్నారులను తిరిగి వారి ఇండ్ల వద్ద దింపారు.ఎంపీ రవిచంద్ర పిల్లలతో కలిసి క్రికెట్ ఆడడాన్ని,ఆయన క్రీడాస్ఫూర్తిని,కిట్ అందించి ప్రోత్సహించడాన్ని, ఔదార్యాన్ని వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వాళ్లు కొనియాడారు.

# పది ఫలితాలలో 589 మార్కులతో న్యూ విజన్ విజయోత్సహం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో నగరంలోని న్యూ విజన్ పాఠశాల విద్యార్థి ఆర్.భవ్య 589 మార్కులు సాధించి రికార్డు నెలకొల్పిందని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జీకే ప్రసాద్ తెలిపారు. 494 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరుకాగా వారిలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 184 మంది ఉన్నారని తెలిపారు. 500 నుండి 449 మధ్య 215 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన వారంతా 400కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. తెలుగులో 119



మందికి A1 గ్రేడ్లు, 159 మందికి A2 గ్రేడ్లు, హిందీలో 300 మందికి A1 గ్రేడ్లు , 158 మంది A2 గ్రేడ్లు, ఇంగ్లీషులో 331 మంది A1, 129 మంది A2 గ్గ్రేడ్లు, మ్యాథ్స్ లో 319 A1 గ్రేడ్లు, 96 A2 గ్రేడ్, సైన్స్ లో 239 A1 గ్రేడ్లు , 181 A2 గ్రేడ్లు, సోషల్ లో 222 మంది A1 గ్గ్రేడ్లు లు, 174 మంది A2 గ్రేడ్లు సాధించారని తెలిపారు. 52 మంది విద్యార్థులు మ్యాథ్స్ లో నూటికి నూరు మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఇంతటి ఘన విజయం సాధించి న విద్యార్థులను అభినందించారు. కృషి చేసిన అధ్యాపకులను సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించన విద్యార్థులను న్యూ విజన్ విద్య సంస్థల ఛైర్మన్ శ్రీ సి హెచ్ జి కె ప్రసాద్ , అకడెమిక్ డైరెక్టర్ సి. హెచ్ కార్తీక్ , డైరెక్టర్ సి . హెచ్ గోపి చంద్ , పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి ఆబాద్ అలీ , జె వి మైకేల్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందిచారు.

# కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం:మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియా కు ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. కార్మికులు దేశ నిర్మాణ శిల్పులని వారి శ్రమ లేకుండా అభివృద్ధి అసాధ్యమని పేర్కొన్నారు. కార్మికులు పని చేసే ప్రతిచోటా వారి వంతు శ్రమ, అంకితభావం నిండి ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులా పనిచేసే ఈ వర్గాన్ని గుర్తించి, వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పదిహేను, పదిహేడవ లోక్ సభల్లో తాను కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలు పైన లోక్ సభలో మాట్లాడటం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల కోసం అనేక అభివృద్ధి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే అసంగటిత రంగ కార్మికులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి వారికి సహాయం చేసే విధంగా నాడు అనేక కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. ఇప్పటికీ పలు రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.కార్మికుల పట్ల ఉన్న అసమానతలు తొలగించేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని, కార్మికుల శక్తిని గౌరవించడమే నిజమైన అభివృద్ధికి నాంది అని అన్నారు. దేశ అభివృద్ధికి జీవనాధారమైన వారిని గౌరవించడం, వారికో భద్రమైన జీవితం కల్పించడం తో పాటు వారి జీవితాల్లో వెలుగు నింపాల్సిన అవసరం ఉందని అని నామ స్పష్టం చేశారు.